ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సూర్యాపేట
5
మంగళవారం 18 మార్చి 2025

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.120	180	200
సూర్యాపేట	రూ.95	140	170
నల్లగొండ	రూ.100	145	180

ఉష్ణోగ్రత గరిష్ఠం 37.0 । కనిష్ఠం 21.4



అంగన్‌వాడీల్లోనూ ఒంటిపూట

- ఎండల తీవ్రతతో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- అంగన్‌వాడీ టీచర్‌లకు, సిబ్బందికి షిఫ్ట్‌లవారీగా విధులు

వేసవి ఎండలు ముదురుతుండడంతో అంగన్‌వాడీ కేంద్రాలను సైతం ఒంటిపూట నడపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అంగన్‌వాడీ కేంద్రాలు ఎక్కువగా అద్దె భవనాలు, ఇరుకైన గదులు, వసతుల లేమి నడుమ కొనసాగుతున్నాయి. దీంతో వేసవిలో ఉక్కపోతతో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున అంగన్‌వాడీ కేంద్రాలను ఒక్కపూట నడిపేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

- (ఆంధ్రజ్యోతి-సూర్యాపేట)

ఒంటిపూటనేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రాలు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు కొనసాగనున్నాయి. మే నెలలో మాత్రం అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా విధులు నిర్వహించాలి. మే 1 నుంచి 15 తేదీ వరకు టీచర్లకు సెలవు ఇచ్చేలా నిర్ణయించగా, ఈ సమయంలో హెల్పర్లే కేంద్రాలను పర్యవేక్షించాలి. మే 16 నుంచి 31వ తేదీ వరకు హెల్పర్లకు సెలవులు ఇస్తారు.

త్వరలోనే భవన నిర్మాణ పనులు

జిల్లాలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం. ముందుగా జిల్లాలో 130 భవనాలను నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించాం. మొదటి దశలో 66 భవన నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించనున్నాం.

- నర్సింహారావు, సూర్యాపేట జిల్లా సంక్షేమ అధికారి


సౌకర్యాలు అంతంతమాత్రమే

సూర్యాపేట జిల్లా పరిధిలో 1209 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. అందులో 436 అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి. మిగిలిన 773 అంగన్‌వాడీ కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలల ఆవరణ, పలు అంగన్‌వాడీ కేంద్రాల పక్కా భవనాలలో కొనసాగుతున్నాయి. సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, తిరుమలగిరి ప్రాంతాలలో ఎక్కువగా అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు.

అసౌకర్యాల నడుమ బోధన

అంగన్‌వాడీ కేంద్రాలు పలు అసౌకర్యాల నడుమ ...

- మిగతా 8వ పేజీలో...



బీబీనగర్‌లో సమగ్ర కుటుంబ సర్వే ఆన్‌లైన్ డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న యాదాద్రి జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ (ఫైల్)

డాటా ఎంట్రీ డబ్బులేవీ?

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ముగిసి మూడు నెలలైనా డాటా ఎంట్రీ ఆపరేటర్లకు నేటికీ డబ్బు చెల్లించలేదు. దీంతో డాటా ఎంట్రీ ఆపరేటర్లు వారికి ఇవ్వాల్సిన చార్జీల కోసం ఆయా మండలాల అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.

- (ఆంధ్రజ్యోతి, తుర్కపల్లి, సూర్యాపేట కలెక్టరేట్)

- సర్వే ముగిసి మూడు నెలలైనా ఆపరేటర్లకు అందని చార్జీలు
- సర్వే వివరాలను ఆన్‌లైన్ చేసిన 2,724 మంది
- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న డాటా ఎంట్రీ ఆపరేటర్లు
- జిల్లాలో రూ.70లక్షలు బకాయి
- సూర్యాపేట జిల్లాలో రూ.1.07కోట్లు పెండింగ్

రాష్ట్ర ప్రభుత్వం 2024 నవంబరు 6న సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించింది. ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లా అధికారులు నియమించిన ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి సర్వే కుటుంబ ఆర్థిక, సామాజిక వివరాలను సేకరించి నిర్ణీత ఫాంలో నమోదుచేశారు. ఈ సర్వే పూర్తి అనంతరం ఎన్యుమరేటర్లు సేకరించిన కుటుంబ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. అందుకు ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగ యువతతో పాటు డిగ్రీ, బీటెక్, ఎంబీఏ విద్యార్థులను డాటాఎంట్రీ ఆపరేటర్లగా జిల్లావ్యాప్తంగా నియమించారు. ఒక ఫాం కంప్యూటరీకరణకు ప్రభుత్వ ఉద్యోగులకైతే రూ.15, ప్రైవేట్ ఉద్యోగులకైతే రూ.30 చొప్పున చెల్లించాల్సి ఉంది. ఆమొత్తాన్ని వారివారి ఖాతాల్లో జమ చేస్తామని ఆపరేటర్ల బ్యాంక్ ఖాతా వివరాలను కూడా తీసుకున్నారు. అయితే మూడు నెలలు గడిచినా నేటికీ బ్యాంక్‌ఖాతాల్లో నగదు జమకాకపోవడంతో డాటా ఎంట్రీ ఆపరేటర్లు మండల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

జిల్లాలో 2.60లక్షల కుటుంబాల వివరాల కంప్యూటరీకరణ...

జిల్లాలోని భువనగిరి, ఆలేరు, యాదగిరిగుట్ట, చౌటుప్పల్, మోత్కూర్, పోచంపల్లి ఆరు మునిసిపాలిటీ, 17 మండలాల్లో మొత్తం 2.60లక్షల కుటుంబాలను ఎన్యుమరేటర్లు సర్వే చేశారు. ఆ తరువాత వారి వివరాలను ఆన్‌లైన్ చేశారు. సర్వే ఆన్‌లైన్ ప్రక్రియను త్వరతగతిన పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి చేయడంతో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు నిరుద్యోగ యువతను డాటా ఎంట్రీ ఆపరేటర్లగా తీసుకున్నారు. ఈ ప్రక్రియను మండల పరిషత్ కార్యాలయాలు, మునిసిపాలిటీ కార్యాలయాల్లో రాత్రి, పగలు విడతల వారీగా పని చేశారు. ఈ ఆన్‌లైన్ ప్రక్రియలో ప్రభుత్వ ఉద్యోగులు 540 మంది, ప్రైవేట్ ఉద్యోగులు 2,184 మంది కలిపి మొత్తం 2,724 మంది ఆన్‌లైన్ ప్రక్రియలో పనిచేశారు. మండల కేంద్రాల్లో రోజుకు 70 నుంచి 100 మంది ఆపరేటర్లు, మునిసిపాలిటీలలోనైతే 100 నుంచి 150 మంది..



హాస్టల్ ఫీజు చెల్లించాల్సిం ఉంది

సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించి తుర్కపల్లి మండల కేంద్రంలో వారం రోజులకు 481 మంది కుటుంబాల వివరాలను ఆన్‌లైన్ చేశా. బొమ్మలరామారంలో ఒక రోజు పని చేసి 55 కుటుంబాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశా. అందుకు రూ.15,080 వరకు రావాల్సి ఉంది. నేను హైదరాబాద్‌లో హాస్టల్‌లో ఉంటూ ఎంబీఏ చేస్తున్న. డాటా ఎంట్రీ ఆపరేటర్‌గా పని చేయగా వచ్చిన డబ్బుతో జేబు ఖర్చులు, హాస్టల్ ఫీజు చెల్లించాలని అనుకున్న. కానీ, మూడు నెలలైనా ప్రభుత్వం నుంచి డబ్బు రాలేదు. అధికారులు స్పందించి డబ్బు వచ్చేలా చూడాలి.

- ధరావతు వేణుగోపాల్, ఎంబీఏ విద్యార్థి, మాధాపూర్

మిగతా 8వ పేజీలో...

రంజాన్ వేళలు

ఇఫ్తార్: 6:32 (మంగళవారం సాయంత్రం)
సహర్: 5:00 (బుధవారం ఉదయం)

‘ప్రజావాణి’ దరఖాస్తులు పరిష్కరించాలి



దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

సూర్యాపేట(కలెక్టరేట్), మార్చి 17,(ఆంధ్రజ్యోతి): ప్రజలు అందించే దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. రాంబాబు ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు దరఖాస్తులు స్వీకరించారు. ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం సుమారు 50కిలోమీటర్లకు పైగా దూరం నుంచి వస్తున్నారని, ఆ దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచవ ద్దన్నారు. కలెక్టరేట్ సిబ్బంది ఫేస్ రికగ్నజేషన్ ద్వారా ప్రతి రోజూ ఉదయం 10.30 గంటలలోపు సాయంత్రం 5గంటల తర్వాత హాజరు నమోదు చేసుకోవాలన్నారు. ఆర్థిక సంవత్సరం చివరిలో ఉన్నందున అధి కారులు వారి వారి శాఖలకు సంబంధించిన కార్యాలయాల ఆస్తి పన్నులు వెంటనే చెల్లించాలని ఆదేశించారు. ఈ నెల 21 నుంచి పదో తరగతి పరీక్షలు ఉన్నందున స్క్వాడ్ డ్యూటీలు పీఆర్, రెవెన్యూ శాఖల అధికా రులకు కేటా యించనున్నట్లు తెలిపారు. సమావేశంలో డీఆర్‌డీవో అప్పా రావు, డీఎంహెచ్‌వో డాక్టర్ కోటా చలం, డీఈవో అశోక్, డీపీవో శ్రీధర్‌రెడ్డి, సీపీవో కిషన్, జిల్లా సంక్షేమాధికారులు జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మైహోం సిమెంట్ పరిశ్రమ నుంచి పన్నులు వసూలు చేయాలి

మేళ్లచెర్వులోని మైహోం సిమెంట్ పరిశ్రమ నాలుగో యూనిట్ నుంచి గ్రామపంచాయతీకి రావాల్సిన రెండేళ్ల ఆస్తి పన్నును వసూలు చేయాలని న్యాయవాది కమతం నాగార్జున డిమాండ్ చేశారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రాంబాబుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. మేళ్లచెర్వు గ్రామ పంచాయతీకి మైహోం సిమెంట్ పరిశ్రమ నాలుగో యూనిట్ రెండేళ్ల పన్ను చెల్లించలేదన్నారు. సామాన్యుల నుంచి బలవంతంగా పన్నులు వసూలు చేసే అధికారులు మైహోం సిమెంట్ నుంచి ఎందుకు పన్నులు వసూలు చేయడం లేదని ప్రశ్నించారు. రెండేళ్ల పన్ను సుమారు రూ. 5కోట్ల వరకు ఉంటుందని, దీని ద్వారా గ్రామపంచాయతీ అభివృద్ధి చెందే అవకాశాలున్నాయని తెలిపారు.

కమనీయం లక్ష్మీనరసింహుడి కల్యాణం

మఠంపల్లి, మార్చి 17(ఆంధ్రజ్యోతి): మట్టపల్లి శ్రీలక్ష్మీ నృసింహుడి క్షేత్రంలో శ్రీరాజలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీ నరసింహుని నిత్యాకల్యాణాన్ని వేదపండితులు సోమవారం కమణీయంగా నిర్వహించారు. స్వామి, రాజలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత భక్తవత్సలునికి నిజాభిషేకం, నిత్యార్చనలు చేశారు. తర్వాత ఆలయ సంప్రదాయ ప్రకారం అర్జిత కైంకర్యాలు జరిగాయి. ఉదయం హోమాధికాల భక్తిశ్రద్ధలతో చేశారు. తదుపరి కల్యాణ మూర్తులను పరిణయోత్సవ వేదికపైకి వేంచేయించి పుణ్యాహవాచనం కావించారు. పాదప్రక్షాళనం మధుపర్క పూజలు యధావిధిగా చేపట్టారు. మంగాల్యధారణ, యజ్ఞోపవీత ధారణల అనంతరం దివ్యమూర్తులకు గరుడోత్సవం జరిగింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. మట్టపల్లి క్షేత్రానికి హైదరాబాద్‌కు చెందిన ధాన్యాయి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి మనోజ్‌కుమార్ రూ.25వేల విలువ చేసే రెండు కూల్‌వాటర్ మినీఫ్రీజ్‌లను సోమవారం ఆలయ ధర్మకర్తలకు సమక్షంలో దేవస్థానానికి అందజేశారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



ఆత్మకూర్(ఎస్) మండల కేంద్రంలో విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ చేస్తున్న ఎస్పీ నరసింహ

ఆత్మకూర్(ఎస్), మార్చి 17(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎస్పీ నరసింహ అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్టల్‌లో పదో తరగతి విద్యార్థులకు సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఉత్తమమైన, ఉన్నతమైన లక్ష్యాలు పెట్టుకోవాలన్నారు. జీవితంలో మంచి విజయం సాధించిన వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి తల్లి దండ్రులను, గురువులను, మహిళలను గౌరవించాలన్నారు. తాను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిచదివా, నేను ఈ స్థాయికి ఎదగడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు అందరూ సహాయ సహకారాలు అందించారని తెలిపారు. గతంలో పోలిస్తే ఇప్పుడు వసతులు, అవకాశాలు బాగా పెరిగాయని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొక్క నాటితే అది పెద్ద వృక్షమై ప్రజలకు, జీవజాతులకు ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు కూడా మహా వృక్షంలాగా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలన్నారు. మంచి మనస్సు మంచి మార్గంలో నడిపిస్తుందని, చెడు ఆలోచన చెడు వైపు నడిపిస్తుందన్నారు. జిల్లాలో 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, బెడ్‌షీట్స్ పంపిణీ చేశారు. మంచి ఆలోచనలతో ఉత్తమ పౌరులుగా ఉంటామని ఎస్పీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వసతి గృహం ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో సూర్యాపేట డీఎస్పీ రవి, సూర్యాపేటరూరల్ సీఐ రాజశేఖర్, తహసీల్దార్ హరికిశోర్‌వర్మ, వార్డెన్ రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలి

సూర్యాపేటక్రైం: ప్రజలు అందించే ఫిర్యాదులను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుని బాధితులకు అండగా నిలవాలని ఎస్పీ కొత్తపల్లి నర్సింహ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిశీలించి మాట్లాడారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి అంశాన్నీ చట్టపరిధిలో పరిష్కరించాలని సూచించారు. బాధితులకు వేగంగా న్యాయం చేయాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు.



వేసవి కాలం సమీపించడంతో ఎండలకు పొలాలు ఎండిపోతున్నాయి. భూగర్భజలాలు సైతం అడుగంటిపోయాయి. దీంతో బోరు, బావులల్లో నీరు లేక పొలాలు ఎండిపోతున్నాయి. పెట్టుబడులు పెట్టి తీరా నోటికి వచ్చే సమయంలో పొలాలు ఎండిపోతుండడంతో రైతులు ఆందోళన పడుతున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన పొలాలు ఎండిపోతున్నాయి. చేసేదేమీ లేక పశువులు, మేకలు, గొర్రెలను మేపుతున్నారు. మద్దిరాల మండలంలోని పోలుమళ్ల గ్రామ శివారులో ఏలేటి రాణమ్మ నాలుగు ఎకరాల పొలాన్ని సాగు చేయగా వరి చేను పొట్టకు వచ్చి నీరు లేక ఎండిపోతుండడంతో లబోదిబోమంటున్నారు. పెట్టిన పెట్టుబడి రాకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తుంది.

- (ఆంధ్రజ్యోతి,మద్దిరాల)



కాంగ్రెస్ నాయకుడు దారుణహత్య

- గొడ్డలితో దాడి చేసిన ప్రత్యర్థులు
- నూతన్‌కల్ మండలంలో ఘటన
- మిర్యాలలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు

•6లో..

సీఎం పదజాలంపై మేధావుల మౌనమేల

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల, మాజీ ఎమ్మెల్యేలు కిశోర్‌కుమార్, బొల్లం



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లింగయ్య యాదవ్, పక్కన మాజీ ఎమ్మెల్యేలు కిశోర్‌కుమార్, బొల్లం

సూర్యాపేట(కలెక్టరేట్), మార్చి 17(ఆంధ్రజ్యోతి): ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్‌ను తిడుతూ సీఎం రేవంత్‌రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్‌కుమార్, బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం పదవిలో ఉన్న వ్యక్తి అసభ్యపదజాలం వాడుతూ మాట్లాడుతుంటే రాష్ట్రంలో ఉన్న మేధావులు మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. స్పీకర్‌ను మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి అవమానించారంటూ పదే పదే స్పీకర్‌ను దళిత స్పీకర్ అంటూ కాంగ్రెస్ నాయకులే అవమానిస్తున్నారని విమర్శించారు.

మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడిన మాటల్లో ఎక్కడ కూడా స్పీకర్‌ను అవమానించే విధంగా మాట్లాడలేదని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాడనే భావనతో కావాలనే జగదీష్‌రెడ్డిని అసెంబ్లీకి రాకుండా సస్పెండ్ చేశారని మండిపడ్డారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి జర్నలిస్ట్ అయినా, యూట్యూబ్, సోషల్ మీడియా అయినా సరే ఇష్టమొచ్చినట్లు రాసినా, మాట్లాడినా తోలుతీస్తా, బట్టలూడదీసి కొడతా అని మాట్లాడుతున్నారంటే సీఎంకు మతిభ్రమించినట్లు ఉందన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండించాలి

సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలకు మేధావులు కానీ, జర్నలిస్టులు కానీ ఖండించడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ నియోజకవర్గాల పరిధిలోని భూములకు నీళ్ల ఇచ్చే అవకాశం ఉన్నా ఇవ్వడం లేదన్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి, మేడారం, లక్ష్మీ పంప్‌హౌజ్, గాయత్రి పంప్‌హౌజ్ దాటుకుని నీళ్ల వస్తాయన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు చేయవద్దని ఆదేశాలు జారీ సమంజసం కాదన్నారు.ప్రజాపాలన అన్న కాంగ్రెస్ నాయకులకు ఎందుకు భయమైతుందని ప్రశ్నించారు. తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడుకోవాలని, చంద్రబాబుకు చెంచాగిరి చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రైతులు పంట పొలాలు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 20వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డితో పాటు మరికొందరు రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మునిసిపల్ మా జీ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మాజీ జడ్పీటీసీలు జీడి భిక్షం, దావు ల వీరప్రసాద్‌యాదవ్, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, నాయకులు బూర బాలసైదులుగౌడ్, తూడి నర్సింహ్మారావు, శీలం సైదులుయాదవ్, మొరిశెట్టి ఉపేందర్ ఉన్నారు.

స్పీకర్‌పై జగదీష్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

ఆత్మకూర్(ఎస్), మార్చి 17(ఆంధ్రజ్యోతి): తెలంగాణ అసెంబ్లీలో స్పీకర్‌పై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల పరిధిలోని ఏపూరు గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుడిగె లింగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రమోహన్, వెంకటమల్లు, వీరయ్య, రమేష్‌బాబు, భద్రయ్య, వెంకన్న, సోమయ్య, జానీ, ముజీమ్, మల్లయ్య, వెంకటేష్, రాములు, సోమలింగం, రవి, లింగస్వామి, లాలు, ఉపేందర్‌రెడ్డి, మల్లారెడ్డి తదదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

● హేమంత్‌కుమార్, మోత్కూరు వైద్యాధికారి

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ



వేసవిలో ఎండలు మండిపోతుండడంతో ఎండలో పనిచేసే వారికి, వేడి ఎక్కువగా ఉండే ఇళ్లలో నివసించే వారికి వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంటుందని యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ హేమంత్‌కుమార్ తెలిపారు. కొన్ని సందర్భాల్లో కూడా ప్రాణాంతకమేనని పేర్కొన్నారు. వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వడదెబ్బ తగిలిన వ్యక్తికి వెంటనే అవసరమైన చికిత్స అందించాలని సూచించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్సపై 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో సలహాలు, సూచనలు ఇచ్చారు.

ఆంధ్రజ్యోతి: వేసవిలో ఎండల మూలంగా వచ్చే వ్యాధులేమిటి?

డాక్టర్: వేసవిలో ఎండల కారణంగా ఎక్కువగా వడదెబ్బ తగిలే అవకాశం ఉంటుంది.

ఆంధ్రజ్యోతి: వడ దెబ్బ ఎలా తగులుతుంది. ఏ వయస్సు వారికి తగులుతుంది?

డాక్టర్: ఎండలో పనిచేసే ఉపాధి, వ్యవసాయ కూలీలు, రైతులు, ఎండలో తిరిగేవారికి, నిప్పుల కొలిమిలాంటి వేడి ప్రదేశాల్లో పనిచేసేవారికి, వెంటిలేషన్ సరిగా లేక బాగా వేడిగా ఉండే ఇళ్లలో నివసించే వారికి వడదెబ్బతగిలే అవకాశముంటుంది. వయస్సుతో నిమిత్తం లేదు.

ఆంధ్రజ్యోతి: వడదెబ్బ లక్షణాలేమిటి?

డాక్టర్: శరీర ఉష్ణోగ్రత ఎక్కువ ఉండడం (జ్వరం రావడం), తలనొప్పి, వికారం, చెమట పట్టడం, వాంతులు, నోరు తడారిపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లాంటి లక్షణాలు కన్పిస్తాయి.

ఆంధ్రజ్యోతి: వడ దెబ్బ తగలకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

డాక్టర్: వడ దెబ్బ తగలకుండా ఉపాధి, వ్యవసాయ కూలీలు, రైతులు, ఉదయం 10 గంటల వరకే పనిచేయాలి. సాయంత్రం 4 గంటల తర్వాత పని చేయాలి. ఎండలో పని చేసేప్పుడు కనీసం గంటకోసారి చెట్టు నీడకు వెళ్లి కొద్దిసేపు విశ్రాంతి తీసుకోవాలి. వీలైనన్ని ఎక్కువ సార్లు, ఎక్కువ నీరు తాగాలి. వదులుగా ఉండే నూలు(కాటన్) దుస్తులు ధరించాలి. ఎండలో తిరిగే వారు, ప్రయాణాలు చేసే వారు తలపై టోపీ పెట్టుకోవాలి. ఏసీలు లేకపోయినా దర్వాజలు, కిటికీలకు గడ్డి పరదాలు కట్టి అప్పుడప్పుడు నీటితో తడుపుతూ గదులు చల్లగా ఉండేలా చూసుకోవాలి.

ఆంధ్రజ్యోతి: వడదెబ్బ తగిలిన వారికి ఎలాంటి ప్రాథమిక చికిత్స అందించాలి?

డాక్టర్: వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే చెట్టు నీడకుగాని, చల్లటి ప్రదేశానికి గాని తరలించాలి. వ్యక్తికి గాలి తగిలేలా చూడాలి. ఐస్ వాటర్ కాకుండా, కుండలోని చల్లని నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్ తాగించాలి. వీలైనంత తొందరగా ఆస్పత్రికి తరలించాలి.

ఆంధ్రజ్యోతి: పీహెచ్‌సీలో, సబ్‌సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయా?

డాక్టర్: పీహెచ్‌సీలో, ఆరోగ్య ఉపకేంద్రాల్లో, ఆశా కార్యకర్తల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచాం.

● (ఆంధ్రజ్యోతి-మోత్కూరు)

విజయవిహార్ పార్కులో మంటలు

● బకెట్లతో నీళ్లు చల్లి మంటలు అదుపులోకి తెచ్చిన సిబ్బంది



మంటలు ఆర్పుతున్న సిబ్బంది, తగలబడుతున్న ఎండు గడ్డి

నాగార్జునసాగర్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యాటక కేంద్రమైన నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ హిల్ కాలనీలో గల విజయ విహార్ అతిథి గృహం పార్కులో సోమవారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో ఎకరం మేర గడ్డి కాలి బూడిదైంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ప్రధాన గేటు వెంట ఉన్న పార్కులో ఉన్న ఎండిన గడ్డిపై మధ్యాహ్నం 12 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు సిగరెట్ తాగి అర్పకుండా వేయడంతో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. విషయం తెలుసుకున్న మేనేజర్ కిరణ్ అక్కడ పనిచేస్తున్న సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని చెట్ల కొమ్మలు, బకెట్లలో నీళ్ల తీసుకొచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సాగర్‌లో ఫైర్ స్టేషన్ లేకపోవడంతో ఇక్కడ అడవిలో, పార్క్‌లో మంటలు చెలరేగినపుడు ఆర్పడం కష్టంగా మారింది. కేవలం చెట్ల కొమ్మలు, ఇసుక, బిందెలు, బకెట్లతో నీళ్ల పోసి మంటలు ఆర్పాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతి ఏడాది వేసవిలో విజయ విహార్ అతిథి గృహంలోని పార్కులో మంటలు అంటుకుని ఎకరం మేర గడ్డి తగలబడుతున్నా పర్యాటక శాఖ అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోలేదు. మంటలు ఆర్పేందుకు సమీపంలో ట్యాంకరుతో నీటిని అందుబాటులోకి ఉంచుకోవడం, మంటలు ఆర్పే సిలెండర్లను తెప్పించడం, ఎండిన గడ్డి తొలగించడం వంటి ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టిపెట్టాలని స్థానికులు, పర్యాటకులు చెబుతున్నారు.



వానరం.. సూర్యనమస్కారం: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో సాయంత్రవేళ ఓ వాహనం సూర్య నమస్కారం చేసి ముద్దాడుతున్నట్లు ఉన్న దృశ్యం 'ఆంధ్రజ్యోతి' కెమెరాకు చిక్కింది.. సూర్యస్తమయం సమయాన ఈ దృశ్యం కొండపైన భక్తులను కట్టిపడేసింది. ● స్టాఫ్ ఫొటో గ్రాఫర్, యాదాద్రి- ఆంధ్రజ్యోతి

కాంగ్రెస్ నాయకుడు దారుణహత్య

● గొడ్డలితో దాడి చేసిన ప్రత్యర్థులు ● సూర్యాపేట జిల్లా నూతన్‌కల్ మండలంలో ఘటన ● మిర్యాలలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు

నూతనకల్, మార్చి 17(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సోమవారం దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మెంచు చక్రయ్యగౌడ్(65) సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి వస్తుండగా ముత్యాలమ్మ గుడి సమీపంలో కొందరు ప్రత్యర్థులు గొడ్డళ్లతో దాడి చేశారు. తల, చేతులు, కాళ్లకు తీవ్రగాయాలైన చక్రయ్యగౌడ్ రోడ్డు పక్కన గోతిలో పడి ఉన్నాడు. అటుగా వెళ్లిన గొర్రెల కాపరులు గమనించి గ్రామస్థులకు సమాచారం ఇచ్చారు. వారు వెంటనే 108 వాహనానికి సమాచారం ఇచ్చి సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. చక్రయ్యగౌడ్ అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

రాజకీయ ఆధిపత్య వివాదంతోనే హత్య: డీఎస్పీ

రాజకీయ, కుటుంబ సభ్యుల ఆధిపత్యం నేపథ్యంలోనే హత్య జరిగినట్లు సూర్యాపేట డీఎస్పీ రవి తెలిపారు. చక్రయ్యగౌడ్ కుమార్తె అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హత్యకు కారణాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. మిర్యాల గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తుంగతుర్తి సీఐ శ్రీనునాయక్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇరువర్గాలు గ్రామంలో ఆధిపత్యం కోసం ఘర్షణ ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఏడాదిగా గ్రామంలో స్వల్ప ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో హత్య జరగటం చర్చనీయాంశమైంది.



మెంచు చక్రయ్యగౌడ్(ఫైల్)

రాజకీయ ఆధిపత్య పోరు

మిర్యాల గ్రామంలో ఆధిపత్య పోరులో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మెంచు చక్రయ్యగౌడ్ హత్యకు గురయ్యారు. రెండు దశాబ్దాలుగా గ్రామంలో ఏక చత్రాధిపత్యం వహించిన చక్రయ్య ఆధిపత్య పోరులో తన కుటుంబ సభ్యుల చేతిలోనే దారుణ హత్యకు గురయ్యాడు. 2006లో చక్రయ్య సర్పంచ్ పదవి కాలం ముగిసిన తర్వాత జరిగిన ఎన్నికల్లో తన అనుచరుడిని నిలబెట్టి గెలిపించేవాడు. 2019లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో తన సొంత కూతురిని నిలబెట్టి గెలిపించాడు. అనంతరం బీఆర్ఎస్ నాయకుడు అదే గ్రామానికి తన సొంత అల్లుడితో మూడు సంవత్సరాల నుంచి రాజకీయ విభేదాలు రావడంతో చక్రయ్య బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరాడు. గ్రామంలో జరిగే చిన్న చిన్న పంచాయితీల్లో వారి మధ్య విభేదాలు తీవ్రమయ్యాయి. 2023లో ఆ గ్రామంలోని సీతారామచంద్ర స్వామి దేవాలయ భూముల వేలంలో పాల్గొన్న మెంచు చక్రయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులపై ప్రత్యర్థులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దీంతో ఇరు వర్గాలపై కేసులు నమోదయ్యాయి. 2024 అసెంబ్లీ ఎన్నికల అనంతరం చక్రయ్య అల్లుడు సైతం కాంగ్రెస్‌లో చేరడంతో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయింది. దీంతో ఇరు వర్గాల మధ్య ఆధిపత్యపోరు తీవ్రమైంది. ఈ నేపథ్యంలోనే చక్రయ్యగౌడ్ హత్య జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో జరిగే వారసంత ఆదాయం కూడా ఆధిపత్య పోరు తీవ్రం కావడానికి కారణం కాకపోలేదని పలువురు అంటున్నారు. హత్య వార్త తెలియగానే కొంతమంది గ్రామాన్ని వదిలివెళ్లారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తుంగతుర్తి సీఐ శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులపై ఫిర్యాదు

బీబీనగర్, మార్చి 17(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డిపైనా, ప్రభుత్వంపైనా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ నాయకులు యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. రవి పులుసు ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ యూకే పేరుగల వ్యక్తి ఉద్దేశపూర్వకంగా కొన్ని యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వీడియోలు చిత్రీకరించి పోస్టు పెట్టి ఎక్స్ ద్వారా కించపరుస్తున్నారని ఆరోపించారు. సదరు వ్యక్తిపై సోషల్ మీడియా యాక్టు ప్రకారం చర్యలు తీసుకుని వీడియోలు పేజీని పూర్తిగా తొలగించాలని ఎస్ఐ రమేశ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఉప్పలాంచి శ్రీకాంత్, సదానందగౌడ్, వేణుగౌడ్, అనిల్ ఉన్నారు.

చెత్తకు నిప్పు.. కాలిన పైపులు

మోత్కూరు, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని బుజిలాపురం గ్రామ శివారులో కుంట శిఖంభూమిని సాగు చేసుకుంటున్న రైతు ఆకుల రవి సోమవారం పత్తికట్టె కాలబెట్టడానికి నిప్పు పెట్టాడు. ఎండ గాలికి మంటలు లేచి పక్కన ఉన్న ముశిపట్ల గ్రామానికి చెందిన పైళ్ల సత్తిరెడ్డి వ్యవసాయ భూమిలోకి విస్తరించి (వెళ్లి) కూరగాయల తోటకు వేసిన పందిరి రాతి కడీలు, పైపు లైన్, డ్రిప్ పైపులు, కుండీ కాలిపోయాయి. బాధితుడు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చిమంటలు ఆర్పారు. సుమారు రూ.రెండు లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని బాధిత రైతు సత్తిరెడ్డి తెలిపారు. ఎవరూ లేని సమయంలో నిప్పు పెట్టి తన పైపులైన్, డ్రిప్ పైపులు, కుండీ కాలిపోవడానికి కారకుడైన రవి చర్య తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు సత్తిరెడ్డి చెప్పారు.

అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి

ఆత్మకూర్(ఎస్), మార్చి 17(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పదస్థితిలో మహిళ మృతిచెందింది. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండల పరిధిలోని పాతర్లపహాడ్ గ్రామంలో సోమవారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గోగుల కవిత(30) సోమవారం ఉదయం ఆకస్మాత్తుగా అస్వస్థతతో పడిపోవడంతో చికిత్స నిమిత్తం సూర్యాపేట ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతురాలి చిన్న కుమారుడు గోగుల జేమ్స్ తాత సూర వెంకన్నకు ఫోన్ చేసి తల్లి కవిత స్పృహ తప్పిపడిపోయిందని చెప్పడంతో వెంకన్న కుటుంబసభ్యులతో కలిసి సూర్యాపేటకు చేరుకున్నాడు. కుమార్తె కవిత మృతిచెందడంతో వెంకన్న అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన కుమార్తె మృతికి అల్లుడు గోగుల కమలాకర్, అతని తండ్రి కారణమని పేర్కొన్నాడు. కమలాకర్ వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని కుమార్తె కవితను వేధిస్తున్నాడని ఆరోపించాడు. పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టినట్లు తెలిపారు. తన కుమార్తెను అల్లుడు, అతని కుటుంబ సభ్యులు కొట్టి చంపారని ఆరోపించాడు. వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.



గోగుల కవిత (ఫైల్)

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి

మేళ్లచెర్వు, మార్చి17(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సోమవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతిచెందారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం గ్రామానికి చెందిన పెద్దారపు ఆంజనేయులు(29) సోమవారం ఉదయం 11గంటల సమయంలో మేళ్లచెర్వులో కిరాణ సరుకులు కొనుగోలు చేసుకొని బైక్‌పై మేళ్లచెర్వు నుంచి సింగారం వెళ్తుండగా మేళ్లచెర్వు నుంచి కోదాడ వైపు వెళ్తున్న ఓ సిమెంట్ కంపెనీకి చెందిన ట్రాన్స్‌పోర్ట్ లారీని దాటే క్రమంలో అదుపు తప్పి లారీకి ఎడమ పక్కన ముందు చక్రాల కిందిపడి మృతిచెందాడు. ఆంజనేయులుకు 13నెలల క్రితమే వివాహమైంది. భార్య ప్రస్తుతం గర్భవతి. కాగా ఘటనకు కారణమైన లారీ డ్రైవర్ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. కుటుంబాన్ని పోషించే కుమారుడి మృతితో తల్లిదండ్రులు, భార్య కన్నీరుమున్నీరుగా విలపించారు. ట్రాన్స్‌పోర్టు యాజమాన్యం స్పందించకపోవడంతో గ్రామస్థులు, కుటుంబసభ్యులు స్థానిక మైహోం సిమెంట్ ఫ్యాక్టరీ ప్రధాన ద్వారం ఎదుట ధర్నా నిర్వహించారు.



ఆంజనేయులు (ఫైల్)

స్నేహితుడి పెళ్లికి వెళుతూ..

నేరేడుచర్ల: స్నేహితుడి పెళ్లికి బైక్‌పై వెళ్తూ సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలోని చిల్లేపల్లి గ్రామంలో ఆగి ఉన్న లారీని ఢీకొని విద్యార్థి మృతిచెందాడు. పాలకవీడు మండలం బెట్టెతండాకు చెందిన బండావత్ సందీప్(20) హైదరాబాద్‌లోని మహావీర్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. హోలీ పండుగకు ఇంటికి వచ్చిన సందీప్ స్నేహితుడి పెళ్లి ఉండడంతో ఇంటి వద్దనే ఉన్నాడు. సోమవారం హాలియాలోని స్నేహితుడి పెళ్లి కోసం తన తండ్రి బండావత్ శ్రీనునాయక్ ద్విచక్రవాహనం తీసుకొని బయలు దేరాడు. నేరేడుచర్ల నుంచి బయలుదేరిన సందీప్ చిల్లేపల్లి వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టడంతో గాయపడ్డాడు. మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందాడు. సందీప్ తండ్రి బండావత్ శ్రీనునాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు.



సందీప్ (ఫైల్)

బైక్ అదుపుతప్పి..

రాజాపేట: యాదాద్రిభువనగిరి జిల్లా రాజా పేట మండలం జాల గ్రామంలో గ్రామానికి చెందిన చెవిటి ప్రభాకర్(32) కార్మికునిగా పని చేస్తున్నాడు. జాల గ్రామంలోని ఆదివారం రాత్రి తన బైక్‌పై మైసమ్మ ఆలయం వద్దకు వెళ్లారు. తిరిగి వస్తున్న క్రమంలో ట్రాక్టర్ ఎదురుగా రావడంతో ట్రాక్టర్‌ను తప్పించబోయి అదుపు తప్పి పడిపోగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆయనను భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి గాంధీ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమాధ్యంలో మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య సంతోష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు.



ప్రభాకర్ (ఫైల్)

ట్రాక్టర్ టైర్ కింద పడి డ్రైవర్ దుర్మరణం

కనగల్: నల్లగొండ జిల్లా కనగల్ మండలంలోని బుడుమర్లపల్లి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతిచెందాడు. బోయనపల్లి గ్రామానికి చెందిన కడారి వెంకటేశం(45) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. సోమవారం ఉదయం 10గంటల సమయంలో గ్రామవాగులో ఇసుకను ట్రాక్టర్‌లో నింపుకుని నల్లగొండకు బయల్దేరాడు. మార్గమధ్యలో బుడుమర్లపల్లివద్ద ట్రాక్టర్ ట్రాలీ డోర్ కొక్కెం ఊడింది. బండిని రోడ్డు పక్కకు ఆపి మరో డ్రైవర్ సాయంతో డోర్‌ను సరిచేస్తున్న క్రమంలో ట్రాక్టర్ ముందుకు కదిలింది. కదులుతున్న ట్రాక్టర్‌ను ఆపే ప్రయత్నంలో స్టీరింగ్ పట్టుకుని డ్రైవర్‌సీటులోకి ఎక్కేప్రయత్నంలో వెంకటేశం జారి కిందపడ్డాడు. అతడి తల మీదుగా టైర్ వెళ్లడంతో తీవ్ర గాయమై అక్కడిక్కడే మృతిచెందాడు. వెంకటేశ్ కుమారుడు శివ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ విష్ణుమూర్తి తెలిపారు.



వెంకటేశం (ఫైల్)

రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని..

డిండి: నల్లగొండ జిల్లా డిండి మండలం జాలు తండా వద్ద సోమవారం ఎదురెదురుగా రెండు ద్విచక్రవాహనాలు ఇద్దరు మృతిచెదారు. డిండి మండలం కొత్తతండాకు చెందిన జటావత్ శక్రు(54) చెరుకుపల్లి నుంచి తన ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. తవక్లాపూర్ నుంచి మరో బైక్‌పై మిదిశేషాయికుంటకు వింజమూరి సాయి(20) వెళుతున్నాడు. మార్గమధ్యలో జాలు తండా సమీపంలో శక్రు, సాయి ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలైన వింజమూరి సాయి అక్కడికక్కడే మృతిచెందగా, తీవ్రంగా గాయపడిన శక్రును దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. వింజమూరి సాయి అవివాహితుడు కాగా, ఇంటర్ పూర్తిచేసి హైదరాబాద్‌లో ఓ దుకాణంలో పని చేస్తున్నాడు. శక్రు వ్యవసాయం చేస్తూ తండాల్లో జీవనం సాగిస్తున్నారు. ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.



శక్రు, సాయి(ఫైల్)



ఆహ్లాదం..ఆనందం

మండే ఎండల సమయంలో చెట్లకు పూసిన పసుపు పచ్చ, గుబాజీ, తెలుపు రంగు పూలు చూపరులను కనువిందు చేస్తున్నాయి. యాదాద్రి పెద్దగుట్టపై ఇరువైపులా వెళ్లే రహదారి డివైడర్ మధ్యలో ఉన్న చెట్లకు పూసిన పూలు మెరుస్తున్నాయి. యాదగిరిగుట్టకు స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు పెద్దగుట్టవైపు రోడ్డు మార్గంలో వేళ్లే దారిలో చెట్లకు పూసిన పూలు పర్యటకులకు ఎంతో ఆహ్లాద పరుస్తున్నాయని భక్తులుసంతోషం వ్యక్తం చేస్తున్నారు.

● స్టాఫ్ ఫొటో గ్రాఫర్ యాదాద్రి-ఆంధ్రజ్యోతి


అందాల అనుపు

ఒక వైపు ఎత్తైన కొండలు... మరోవైపు గలగ లపారే కృష్ణమ్మ.. ఇంకో వైపు పచ్చదనంతో ఆకట్టుకునే పార్కులు...గౌతమ బుద్ధుడి కాలం నాటి చరిత్రపు కళ్లకు కట్టినట్లు నిర్మాణాలు.. ఆచార్య నాగా ర్జునుడి చరిత్రకు గుర్తుకు తెచ్చే కట్టడాలు. ఇవన్నీ నాగార్జున సాగర్‌లోని అను పు సొంతం. ప్రకృతి సోయగాలతో కృష్ణవేణి నీటి సవ్వడితో పచ్చని పచ్చిక బయళ్ల మధ్య చల్లని గాలులల తో అల రాడుతూ పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తోంది. దేశ విదేశాల నుంచి పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శించ డానికి ఏటా వేల సంఖ్యలో వస్తుంటారు. 2006లో అమరావతిలో జరిగిన కార్య క్రమానికి వెళ్తూ బౌద్ధమత గురువు దలైలామా అనుపులో ఒక మొక్కను కూడా నాటారు. అప్పటి నుంచి వివిధ దేశాల నుంచి వచ్చే బౌద్ధ పర్యాటకులు దలైలా మా నాటిన మొక్కను సందర్శిస్తుంటారు. అంతర్జాతీయ బౌద్ధ క్షేత్రంగా విరాజిల్లుతున్న అనుపు గురించి ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

- (ఆంధ్రజ్యోతి -నాగార్జునసాగర్)

▸ గౌతమ బుద్ధుడి చరిత్రకు సజీవ సాక్ష్యం ▸ కళ్లను కట్టిపడేసే ప్రకృతి సోయగం





బౌద్ధ మతానికి కేంద్ర బిందువు గౌతమ బుద్ధుడు. ఆయనకు సంబంధించిన ఎన్నో అన వాళ్లు నాగార్జునసాగర్‌లోనే చోటు చేసుకున్నట్లు చరిత్ర చెబుతోంది. వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ప్రాంతంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మా ణం కోసం సర్వేలు చేశారు. 1956వ సంవత్సరా నికి ముందు వరకు కృష్ణానది ప్రవహిస్తున్నా చుట్టుపక్కల మొత్తం దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంతో నిండి ఉంటుంది. నాటి ప్రధాని నెహ్రూ 1955లో నందికొండ ప్రాజెక్టు నిర్మాణానికి ఇక్కడే బాగుటుందని ఎంపిక చేశారు. గౌతమ బుద్ధుడి ఆనవాళ్లకు నెలవైన ఈ ప్రాంతాలన్నే ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆ సమయంలో పలుచోట్ల ప్రాజెక్టు నిర్మాణం కోసం తవ్వకాలు జరిపారు. తవ్వకాల్లో గౌతమ బుద్ధుడి కాలం నాటి చరిత్రకు అద్దం పట్టే పలు వస్తువులను, బుద్ధుడి పాలరాతి విగ్రహాలను,ధాతువులు, పలు రకాల లోహపు వస్తువులు బయటపడ్డాయి. వీటిని భద్రపరిచేందుకు నాటి ప్రభుత్వం అనుపు నుంచి 14 కిలోమీటర్ల దూరంలో ఉన్న(ప్రస్తుతం జలాశ యంలో ఉంది)నాగార్జునకొండ, అనుపులను ఎంపిక చేశారు. నాగార్జునకొండలో ప్రత్యేకంగా మ్యూజియాన్ని ఏర్పాటు చేసి నాటి చరిత్రకు అద్దంపట్టేలా ఉన్న వస్తువులను మ్యూజియంలో భద్రపరిచి ప్రత్యేక భద్రతను ఏర్పాటు చేశారు. మ్యూజియంలో బౌద్ధ కాలం నాటి పలు వస్తువులను, శిల్ప సంపద, నేటి తరానికి నాటి చరిత్ర అర్థమయ్యేలా పలు నిర్మాణాలు ఇక్కడ కనిపిస్తాయి. ఇక అనుపు ప్రాంతాన్ని పరిశీలిస్తే ఇక్కడ బుద్ధుని కాలంనాటి విద్యా వ్యవస్థను వివరించే విశ్వవిద్యాలయాన్ని పునర్నిర్మాణం చేశారు. అల నాటి క్రీడా ప్రాంగాణం, వసతి గృహాలు, ఆధ్యాత్మికంగా ఉండే విహారాలు, బౌద్ధమతం ప్రచారం, అప్పటి నిర్మాణాలు కళ్లను కట్టిపడే స్తుంటాయి.

నాగార్జునసాగర్‌కు 8 కిలోమీటర్ల దూరంలో పల్నాడు జిల్లా మాచర్ల మండలంలో అనుపు అనే ప్రాంతం ఉంది. హైదరాబాద్ నుం చి 160 కిలోమీటర్ల దూరం, నల్లగొండకు 70 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఇక్కడ పార్కులు, బౌద్ధమత పునర్నిర్మాణాలు చూడటానికి ఎలాంటి రుసుము(టికెట్) వసూలు చేయరు.

కళ్లను కట్టిపడేసే ప్రకృతి సోయగం

అనుపు ఎత్తుగా ఉండే ప్రాంతం నుంచి చూస్తే ప్రకృతి ప్రేమికుల కళ్లకు ప్రకృతి సోయగం కట్టిపడేస్తుంది. ఇక్కడ కళ్లను కట్టిపడేసే ఎన్నో సందర దృశ్యాలు కనిపిస్తాయి. పురావస్తు శాఖ అభివృద్ధి చేసిన పునర్నిర్మిత కట్టడాలు, దానిచుట్టూ పెంచిన పచ్చదనం, ఎత్తైన కొండలు, దూరంగా కనిపించే కృష్ణాతీరం, అద్భుతంగా ఉంటుంది. ఇక్కడ నాడు నిర్మించిన హంపి స్టేడియం నమూనాలో నేటి ఎల్‌బీ స్టేడియాన్ని నిర్మించారు. హంపి స్టేడియంలో నాడు మల్లయుద్ధాలు, ముష్టియుద్ధాలు జరిగేవని చరిత్ర చెపుతుంది. అంతే కాకుండా ఇక్కడ నాగార్జున విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించే విద్యార్థులు కూడా క్రీడల్లో శిక్షణను ఈ స్టేడియం లోనే ఇచ్చేవారట. వర్షాకాలంలో ఇక్కడ అందాలు పర్యాటకులను మంత్ర ముగ్ధుల్ని చేస్తాయి. సాగర్‌కు వచ్చే ప్రతి పర్యాటకుడు తప్పనిసరిగా అనుపును సందర్శిస్తుంటారు. ఇక్కడ పునర్నిర్మిత కట్టడాలను నాటి చరిత్రను వివరించేలా తెలుగు, ఇంగ్లిష్, హిందీ బాషల్లో బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ బోర్డులను చదివి ఇక్కడి చరిత్రను తెలుసుకున్న పర్యాటకులు ఆశ్చర్యపోతుంటారు. ఇంతటి చరిత్ర ఉన్న ఈప్రాంతాన్ని ప్రతి పర్యాటకుడు ఒక్కసారైఆనా సందర్శించాలని కోరుకుంటారు.



సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	519.00
టీఎంసీలు	147.4580
ఎడమకాల్వకు నీటి విడుదల	8,454
కుడికాల్వకు	8,023
విద్యుత్ కేంద్రం ద్వారా	నిల్
క్రస్ట్ గేట్ల ద్వారా	నిల్
ఎస్ఎల్‌బీసీ ద్వారా	1,800 క్యూసెక్కులు
వరద కాల్వ ద్వారా	నిల్
ఇన్‌ఫ్లో	నిల్
అవుట్‌ఫ్లో	17,287క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	0

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	33.58 టీఎంసీలు
పులిచింతలకు నీటి రాక	నిల్
అవుట్‌ఫ్లో	300 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	నిల్

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.46 (టీఎంసీలు)
ప్రస్తుత నీటి మట్టం	630.35 అడుగులు
టీఎంసీలు	1.44 (టీఎంసీలు)
ఎన్ని గేట్ల ద్వారా	నిల్
ఇన్‌ఫ్లో	26.86 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	187.63 క్యూసెక్కులు



పట్టుబడిన వాహనంతో ఎస్ఐ శివతేజ

రేషన్ బియ్యం పట్టివేత

కేతేపల్లి, మార్చి 17(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట వైపు నుంచి హైదరాబాద్ వైపునకు అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనం కేతేపల్లి పోలీసులకు పట్టుబడింది. కేతేపల్లి ఎస్ఐ ఎ.శివతేజగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం. కేతేపల్లి పోలీసులు సోమవారం 65వ నంబరు జాతీయ రహదారిపై ఇనుపాముల శివారులోని మల్లన్నగుట్ట వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓ వాహనాన్ని నిలిపిన డ్రైవర్ అనుమానాస్పదంగా వ్యవహరిస్తుండు. దీంతో టాటా ఇంట్రా వాహనంలో తనిఖీ చేయగా 45 క్వింటా ళ్ల బియ్యం లభించాయి. పట్టుబడిన వాహనంలో ఉన్న ధరావత్ అరుణ్, లావుడ్యా రాజ్ కుమార్‌ను విచారించగా మిర్యాలగూడ మండలంలోని రావులపెంట పరిసర గ్రామాల్లో బియ్యం కొనుగోలు చేసి భువనగిరికి తరలిస్తున్నట్లు తెలిసిందన్నారు. ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని కేతేపల్లి ఎస్ఐ ఎ.శివతేజగౌడ్ వివరించారు.

తెలంగాణ అభివృద్ధిలో చంద్రబాబు పాత్ర కీలకం



హుజూర్‌నగర్‌లో మాట్లాడుతున్న బక్కని నరసింహులు

హుజూర్‌నగర్ మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ అభివృద్ధిలో చంద్రబాబు నాయుడు పాత్ర ఎంతో కీలకమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు అన్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలో సోమవారం టీడీపీ మునిసిపల్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. సామాజిక న్యాయం కోసం టీడీపీ ఎంతోగానో కృషి చేసిందన్నారు. త్వరలోనే గ్రామ, మండల, నియోజకవర్గ పార్లమెంటరీ కమిటీలను ఎన్నుకుంటామన్నారు. తెలంగాణలో టీడీపీ సభ్యత్వాలు రెండు లక్షలు నమోదయ్యాయని అన్నారు. చంద్రబాబుపై కేసీఆర్ కుటుంబం అనుచిత వ్యాఖ్యలు చేయడం వల్లే బీఆర్ఎస్ నష్టపోయిందన్నారు. తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాధికారం కల్పించింది చంద్రబాబేనని అన్నారు. అనంతరం టీడీపీ నాయకురాలు ఈశ్వరమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్, టీడీపీ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, నల్లగొండ పార్లమెంట్ పార్టీ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, ఓరుగంటి ప్రభాకర్, ఆళ్ల బాగ్యమ్మ, శీతల రోషపతి, రాములు, నాగయ్య, గంగయ్య, కొండలు, వెంకటయ్య, కనకరత్నం, వెంకట్రావ్, మస్తాన్, బాలాజీ, మధు పాల్గొన్నారు.

సైకిల్ తొక్కిన జోష్ నింపిన నరసింహులు

హుజూర్‌నగర్ పర్యటనకు వచ్చిన టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులకు పట్టణంలోని ఇందిరా సెంటరులో సోమవారం ఆ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. కాగా ఇందిరా సెంటరు నుంచి కోదాడ రోడ్డులోని టీడీపీ కార్యాలయం వరకు బక్కని నరసింహులు సైకిల్ తొక్కారు. సుమారు కి.మీ దూరం సైకిల్ తొక్కుతూ ప్రజలకు అభివాదం చేసి కార్యకర్తల్లో జోష్ నింపారు. కార్యక్రమంలో టీడీపీ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జి మండవ వెంకటేశ్వర్లుగౌడ్, నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమగ్ర పరిశోధనలతో బహుముఖాభివృద్ధి

● ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్ పురుషోత్తం ● ఐసీఎస్ఎస్ఆర్ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో జాతీయ సదస్సు ప్రారంభం



మిర్యాలగూడ టౌన్ : సావనీర్‌ను విడుదల చేస్తున్న పురుషోత్తం, చిత్రంలో ముత్యంరెడ్డి, ఇంద్రకాంత్, కోటేశ్వరరావు, పున్నయ్య, ఉపేందర్, నరేష్ తదితరులు

మిర్యాలగూడ టౌన్, మార్చి 17(ఆంధ్రజ్యోతి): సమగ్ర పరిశోధనలతోనే బహుముఖాభివృద్ధి సాధ్యమని, విద్యార్థులు ఆ అంశంపై పట్టు సాధించాలని ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం అన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ సైన్స్ రీసెర్చ్(ఐసీఎస్ఎస్ఆర్) ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని కేఎస్ఎం కళాశాలలో నిర్వహిస్తున్న జాతీయ సెమినారును సోమవారం ఆయన జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యారంగాభివృద్ధితోనే ప్రాంత అభివృద్ధి జరుగుతుందన్నారు. జాతీయ సదస్సుకు ఎంపికయ్యేలా ప్రాజెక్టు రూపొందించిన కళాశాల ఆర్థికశాస్త్ర విభాగాన్ని ఆయన అభినందించారు. సదస్సుకు హాజరైన ఎకనామిక్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కే.ముత్యంరెడ్డి మాట్లాడుతూ సెమినార్‌లతో విషయ పరిజ్ఞానం పెరుగుతుందని, ఆర్థిక అంశాలతో కూడిన అర్థశాస్త్రం అన్ని శాస్త్రాల్లోకెల్లా గొప్పదన్నారు. కీలక ఉపన్యాసకర్త డాక్టర్ ఇంద్రకాంత్ మాట్లాడుతూ రాష్ట్రం అన్నిరంగాల్లో జాతీయ సగటును దాటడం ఆహ్వానించదగిన పరిణామమన్నా రు. ఎన్జీ యూనివర్సిటీ ప్రొఫెసర్ కోటేశ్వరరావు మాట్లా డుతూ వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి తెలంగాణ ప్రాంతం అనువైనదన్నారు.

20 శాతం నిధులు కేటాయించాలి

తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ పున్నయ్య మాట్లాడుతూ విద్యారంగానికి బడ్జెట్‌లో 20 శాతం నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. కాగా 'గ్రోత్ ప్రొటెన్షియాలిటీస్ ఉన్ తెలంగాణ, ప్రాస్పెక్ట్స్ అండ్ చాలెంజెస్' అనే అంశంపై తమదైన ప్రజెంటేషన్లు సమర్పించిన ఆచార్యులు నూతన అభివృద్ధివిధానాలు, అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలు, ఆర్థిక సంక్షోభాలనే అంశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో సెమినార్ కన్వీనర్ డాక్టర్ నరేష్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, వైస్‌ప్రిన్సిపాల్ భీమార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు యాద'గిరి'ప్రదక్షిణ

● శివకేశవులకు విశేష పూజలు



స్ఫటిక లింగానికి హారతి ఇస్తున్న అర్చకుడు

యాదగిరిగుట్ట, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రం (స్వాతి) సందర్భంగా ఈ నెల 18వ తేదీన గిరిప్రదక్షిణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో ఏభాస్కర్‌రావు తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున 5.30గంటలకు ప్రారంభించే గిరి ప్రదక్షిణకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి కొండపై సోమవారం శివకేశవులకు విశేష పూజలు కొనసాగాయి. స్వయంభు స్వామిఅమ్మవార్లకు శ్రీవైష్ణవ పాంచరాత్రాగమరీతిలో, శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామివారి శివాలయంలో స్ఫటికమూర్తులకు శైవాగమశాస్త్రరీతిలో నిత్య కైంకర్యాలు నిర్వహించారు. నృసింహుడికి నిత్యపూజలు, సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవం నిర్వహించారు. రామలింగేశ్వరాలయంలో స్ఫటికమూర్తులకు అభిషేకాలు కొనసాగాయి. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.19,29,241 ఆదాయం సమకూరినట్లు ఈవో ఏ.భాస్కర్‌రావు తెలిపారు.

క్రీడలు ఆత్మీయత, ఐక్యతకు ప్రతీక



కోదాడలో చెస్ ఆడుతున్న విశ్రాంత ఉద్యోగులు

కోదాడ టౌన్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): క్రీడలు ఆత్మీయత, ఐక్యతకు ప్రతీకని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు. కోదాడలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో జరుగుతున్న రిటైర్డు ఉద్యోగుల రాష్ట్ర స్థాయి క్రీడలు, సాహిత్య, సాంస్కృతిక పోటీలను సోమవారం పర్యవేక్షించి మాట్లాడారు. మొదటిసారిగా రిటైర్డు ఉద్యోగులు రాష్ట్ర స్థాయి పోటీలను కోదాడలో నిర్వహించడం చరిత్రలో ఒక మైలురాయి వంటిదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుంచి ఆరుపదుల వయసు దాటిన వారంతా పోటీలకు యువకుల్లా తరలివచ్చారని అన్నారు. కాగా మంగళవారం క్యారమ్స్, చెస్, టెన్నికాయిట్, షటిల్, నడక పోటీలు సెమీఫైనల్ దశకు చేరుకున్నాయి. రేపు మధ్యాహ్నం వరకు ఫైనల్స్ నిర్వహిస్తామని, తనంతరం బహుమతి ప్రదానోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, సుదర్శన్‌రెడ్డి, బొల్లు రాంబాబు, యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు, అక్కిరాజు వెంకట్రావు, విద్యాసాగర్‌రావు, భ్రమరాంబ, రఘు, ఓరుగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

కష్టపడ్డారు.. కొలువులు కొట్టారు

● పలువురు గ్రంథాలయ పాఠకులు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లుగా ఎంపిక



కవిత, శ్రావణి, మాలిక, దాసు

మిర్యాలగూడ టౌన్, మార్చి 17(ఆంధ్రజ్యోతి): టీజీపీఎస్సీ సోమవారం విడుదల చేసిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ (హెచ్‌డబ్ల్యూవో) (గ్రేడ్-1, 2) ఫలితాల్లో మిర్యాలగూడ, సాగర్ నియోజవర్గాలకు చెందిన 8 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. వీరంతా మిర్యాలగూడ పట్టణంలోని మేరెడ్డి రాంచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయ పాఠకులు కావడం విశేషం. గ్రంథాలయంలో సిద్ధమైన దాసు, కవిత, జయరాం, నాగసైదులు, మాలిక, శ్రావణి, సమీన, లోకేష్ ఉన్నారు. కొలువులు సాధించడం పట్ల లైబ్రేరియన్లు తారకేశ్వరి, సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కొలువులు సాధించిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

పాములగుండ్ల వాసికి



శంకర్ రెడ్డి

కట్టంగూరు : మండలంలోని పామనగుండ్ల గ్రామానికి చెందిన గుజ్జుల శంకర్ రెడ్డి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. కొన్నేళ్లుగా నల్లగొండలోని పలు జూనియర్ కళాశాల్లో ఫిజిక్స్ లెక్చరర్‌గా పనిచేస్తూ ప్రభుత్వ ఉద్యోగానికి సన్నద్ధమై హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. తను ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల సహచర ఆధ్యాపకులు, గ్రామస్తులు శంకర్‌రెడ్డిని అభినందించారు.

బారికేడ్లను ఢీకొన్న ఆయిల్ ట్యాంకరు

కేతేపల్లి, మార్చి 17(ఆంధ్రజ్యోతి): ఖాళీ ఆయిల్ ట్యాంకరు అదుపు తప్పిరోడ్డు వెంట ఉన్న బారికేడ్లను ఢీకొని నిలిచిపోయింది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా కేతేపల్లిలో మండల కేంద్రం సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన మేరకు సంఘటన వివరాలిలా ఉన్నాయి. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న ట్యాంకరు డ్రైవర్ మద్యం మత్తులో రోడ్డు పక్కన నిలిచిన ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టి ముందుకు దూసుకెళ్లి హైవేకు సర్వీసు రోడ్డుకు మధ్యన గల ఇనుప బారికేడ్లను ఢీకొట్టింది. ప్రమాద దాటికి ట్యాంకరు ఇంజిన్ నుంచి పొగలు రావడంతో స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు నకిరేకల్ అగ్నిమాపక కేంద్రం సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు అంటుకోకుండా ఆపారు. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ స్వల్పంగా గాయపడినట్లు తెలిసింది.

'వల్లభ' పరిశ్రమ వద్ద ఇరువర్గాల ఘర్షణ



ఘర్షణ పడుతున్న గ్రామస్థులు, కార్మికులు

చౌటుప్పల్ రూరల్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తుఫ్రాన్ పేట గ్రామ పరిధిలోని వల్లభ మిల్క్ ప్రొడక్ట్ పరిశ్రమ వద్ద సోమవారం ఇరు వర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. స్థానికులు తెలిపిన ప్రకారం.. వల్లభ మిల్క్ పరిశ్రమ వల్ల తుఫ్రాన్ పేట గ్రామ రైతుల పొలాల పంటకు నష్టం కలుగుతోందని, పరిశ్రమ వదిలిన నీటితో పశువులు చనిపోతున్నాయని మాజీ ఎంపీపీ తాడూరి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో స్థానికులు పరిశ్రమ ఎదుట ఆందోళన నిర్వహించి పరిశ్రమలోనికి చొచ్చుకువెళ్లారు. ఉదయం పీసీబీ అధికారులు వల్లభ పరిశ్రమను తనిఖీ చేయడానికి అధికారులు వస్తున్నారన్న సమాచారం తెలియడంతో స్థానికులు పరిశ్రమ వద్దకు చేరుకున్నారు. గ్రామస్థులకు కంపెనీలో పని చేసే వర్కర్లకు మాట మాట పెరిగి ఘర్షణకు దారితీసింది. ఈ ఘర్షణలో ఒకరినొకరు దాడి చేసుకున్నారు. ఈ దాడిలో స్థానిక మాజీ ఎంపీపీ తాడూరి వెంకటరెడ్డి సొమ్మసిల్లి పడిపోయారు. పరిశ్రమ ఎదుట ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని ఇరువర్గాలను శాంతింపజేశారు.

పరిశ్రమను తనిఖీ చేసిన పీసీబీ అధికారులు

వల్లభ మిల్క్ పరిశ్రమను పీసీబీ ఈ.వెంకన్న సోమవారం తనిఖీ చేశారు. పరిశ్రమలోని బోర్లను పరిశీలించారు. నీటి శాంపిళ్లను సేకరించారు. పరిశ్రమ పరిసరాల్లోని మూడు బోర్ల నుంచి సైతం నీటి శాంపిళ్లను సేకరించారు. నివేదికను పై అధికారులకు పంపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

త్రోబాల్‌లో జాతీయస్థాయికి ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చిట్యాల, మార్చి17, (ఆంధ్రజ్యోతి) : చిట్యాలలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాల విద్యార్థులు త్రోబాల్ క్రీడలో జాతీయస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 16న హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాఠశాల విద్యార్థులు పందిరి సహస్రలక్ష్మి, మహ్మద్ ముబాసిర్, పోకల ప్రీతిజేస్సీ ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల28నుంచి 30వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ముగిసిన వేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

కనగల్, మార్చి 17:(ఆంధ్రజ్యోతి) : కనగల్ వేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిశాయి. చివరి రోజు ఉత్సవ విగ్రహాల ఊరేగించారు. రథోత్సవంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని భక్తిశ్రద్ధలతో ముందుకు లాగారు. అనంతరం పూర్ణాహుతి దోపోత్సవం అర్చకులు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కబడ్డీ పోటీలు ముగిశాయి. విజేతలకు ఉత్సవ కమిటీ సభ్యులు బహుమతులను ప్రదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తలు తిరుమలనాథ్, శ్రీనివాస్‌రావు, వేణుగోపాల్‌రావు, శ్రీనివాస్ చక్రవర్తి, మాజీ సర్పంచ్ సునీతాక్రిష్ణయ్యగౌడ్ పాల్గొన్నారు

దాతల సహకారంతో పాఠశాలల అభివృద్ధి

హుజూర్‌నగర్ రూరల్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు ఎంఈవో సైదానాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని మల్లన్ననగర్‌లోపి ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం దాతలను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటరెడ్డి, అనిత, శ్రీనివాస్‌రెడ్డి, సాయిరాం, హరికృష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.

బుకింగ్ ప్రారంభం

కోదాడ రూరల్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ ఆధ్వర్యంలో భద్రాచల రాముల వారి కల్యాణ ముత్యాల తలంబ్రాల బుకింగ్ కార్యక్రమాన్ని కోదాడలో డిపో మేనేజర్ శ్రీహర్ష సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం రూ.151లు చెల్లించి బుక్ చేసుకుంటే ముత్యాల తలంబ్రాలు ఇంటికి చేరుస్తామని, బుకింగ్ కోసం ఆర్టీసీ కార్గో కౌంటర్లలోనూ, ఆర్టీసీ ఉద్యోగులను సంప్రదించాలని సూచించారు.

మాన్యం భూముల కౌలు చెల్లించాలి

లక్ష్మణ్‌రావు, ఈవో, బూరుగడ్డ శ్రీవేణుగోపాలస్వామి ఆలయం



దేవుడి మాన్యం భూముల పెండింగ్ కౌలును రైతులు చెల్లించాలనిబూరుగడ్డ శ్రీఆదివరరహ లక్ష్మీ నర్సింహ వేణుగోపాలస్వామి ఆలయ ఈవో లక్ష్మణరావు కోరారు. 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు.

(హుజూర్‌నగర్ -ఆంధ్రజ్యోతి)

ఇంటర్వ్యూ Interview

ఆంధ్రజ్యోతి: దేవాలయ బ్రహ్మోత్సవాలు ఎప్పటి నుంచి నిర్వహించనున్నారు.?

ఈవో: ఏప్రిల్ ఆరో తేదీ నుంచి 9వ తేదీ వరకు అధ్యయనోత్సవాలు నిర్వహించనున్నాం. అనంతరం 16వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నాం. బ్రహ్మోత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: బూరుగడ్డ దేవాలయం పరిధిలో మొత్తం ఎన్ని ఎకరాల భూములు ఉన్నాయి?

ఈవో: బూరుగడ్డ గ్రామంలోని శ్రీఆది వరహ, శ్రీలక్ష్మీనర్సింహ, వేణుగోపాల స్వామి దేవాలయ పరిధిలో మొత్తం 582ఎకరాలు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: ఆలయ భూములకు సంబంధించి ఎన్ని ఎకరాలకు కౌలు వస్తుంది?

ఈవో: ఆలయ భూములకు సంబంధించి సుమారు 465 ఎకరాలకు కౌలు వస్తుంది. ప్రతి ఏటా వానాకాలం, యాసంగి సీజన్లకు కలిపి రైతులు ఎకరానికి రూ.4వేల కౌలు చెల్లిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: కౌలుకు సంబంధించి పెండింగ్ బకాయిలు ఎన్ని ఉన్నాయి?

ఈవో: ఆలయ భూముల కౌలు బకాయిలు సుమారు రూ.15 లక్షలు చెల్లించాల్సి ఉంది. కౌలు బకాయిలు చెల్లించడంలో రెండేళ్ల నుంచి రైతులు నిర్లక్ష్యం చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: ప్రతి ఏటా ఎంత కౌలు రావాల్సి ఉంది?

ఈవో: ప్రతి ఏటా ఆలయ భూములకు రూ.18 లక్షలు రావాల్సి ఉండగా అందులో సగం కూడా రావడంలేదు. ప్రతి ఏటా బకాయిలు వసూలు చేయడం తలకుమించిన భారంగా మారింది.

ఆంధ్రజ్యోతి: బకాయిలు ఎందుకు వసూలు కావడం లేదు

ఈవో: హుజూర్‌నగర్, గోపాలపురం, రాయినిగూడెం గ్రామాల రైతులు భూముల కౌలు చేస్తున్నారు. ప్రతి ఏటా రైతులు కౌలును సక్రమంగా చెల్లించడంలేదు. ఫలితంగా ఆలయ నిర్వహణ కష్టంగా మారింది.

కుక్కలతో భయం..భయం

● ఫలితం ఇవ్వని కు.ని శస్త్ర చికిత్సలు ● రోజురోజుకూ పెరుగుతున్న బాధితులు

జిల్లాలో వీధికుక్కల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఏ వీధిలో చూసినా 20నుంచి 30 వరకు వీధి కుక్కలు కనిపిస్తున్నాయి. ఈ కుక్కలు గుంపులుగా తిరుగుతూ దారిలో పోయే వారిపై దాడి చేసి కరుస్తున్నాయి. జిల్లాలో ప్రతి రోజు ఏదో ఒక చోట కుక్కల దాడిలో ప్రజలు గాయపడుతున్నారు.

● సూర్యాపేట టౌన్ - ఆంధ్రజ్యోతి

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 42వవార్డులో మూడు రోజల నుంచి పిచ్చి కుక్క దాడిలో ఆరుగురు గాయపడ్డారు. ముఖ్యంగా చిన్నపిల్లలను కుక్కలు కరుస్తున్నాయి. దీంతో ఒంటరిగా బయటికి రావాలంటే చిన్నారులు, ప్రజలు భయపడుతున్నారు. జిల్లా కేంద్రంలోని 42వవార్డుకు చెందిన బాలుడు జి.హర్షవర్ధన్ ఈ నెల 13వ తేదీన సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న దుకాణానికి వెళ్లి వస్తుండగా పిచ్చికుక్క దాడి చేసి 10 చోట్ల గాయపర్చింది. పక్కనే ఉన్న కొంత మంది వ్యక్తులు గమనించి అడ్డుకోవడంతో ప్రాణాపాయం తప్పింది. అదేవిధంగా గణేష్‌నగర్‌లో నివసిసున్న వంశీ కుమార్తె భాగ్యజ్యోతి ఇంట్లో ఆడుకుంటుండగా పిచ్చి కుక్క వచ్చి బాలికను కరిచి వెళ్లింది. ఇలా జిల్లాలో నిత్యం ఏదోఒక చోట కుక్కలు ప్రజలపై దాడి చేస్తూనే ఉన్నాయి.

పూర్తిస్థాయిలో కానరాని కు.ని ఆపరేషన్

వీధి కుక్కల సంతానోత్పత్తి నియంత్రించేలా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. జిల్లా కేంద్రంలోని జమునానగర్‌లో వీధి కుక్కల శస్త్రచికిత్స కోసం నియంత్రణ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ నియంత్రణ కేంద్రంలో పశువైద్యాధికారితో శస్త్రచికిత్సలు చేయించి సుమారు 10రోజుల వరకు అక్కడే ఉంచి, ఆ తర్వాత ఎక్కడి నుంచి తీసుకువచ్చారో అక్కడే వదులుతుంటారు. సూర్యాపేట మునిసిపాలిటీలో 1825 వీధి కుక్కలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. 1105కుక్కలను శస్త్రచికిత్సలు చేశామని చెబుతున్న ఫలితం కనిపించడం లేదు కేవలం సూర్యాపేటలోనే నియంత్రణ కేంద్రం ఉన్నందున తిరుమలగిరి, కోదాడ, హుజూర్ నగర్, నేరేడుచర్ల మునిసిపాలిటీ నుంచి వీధి కుక్కలను సూర్యాపేట తీసుకురావాల్సి ఉంది. అయితే ఒక్కో వీధి కుక్కను అక్కడి నుంచి తీసుకు రావాడానికి రూ.2500 వరకు ఖర్చు వస్తున్నందున అధికారులు అంతగా ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా జిల్లాలో మూడు నెలల కాలంలో 30 మందికి పైగా వీధి కుక్కలు దాడిచేశాయి.



సూర్యాపేటలో కుక్కల దాడిలో గాయపడిన బాధితులు

పిల్లలను బయటకు పంపలేకపోతున్నాం



వీధి కుక్కలు విపరీతంగా ఉన్నందున పిల్లలను ఒంటరిగా బయటకు పంపాలంటే భయమేస్తోంది. ఇటీవల పిచ్చికుక్క బాలుడిపై దాడిచేస్తే అధికారులకు సమాచారం ఇచ్చినా కనీసం ఫోన్ ఎత్తడం లేదు. కుక్కల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

● సట్టు శంకర్, సూర్యాపేట పట్టణ వాసి

చర్యలు తీసుకుంటున్నాం



వీధి కుక్కలకు శస్త్ర చికిత్సలు చేయిస్తున్నాం. ఇప్పటికే వీధి కుక్కలను గుర్తించి వాటిని జమునానగర్‌లో ఉన్న కేంద్రానికి తరలించి శస్త్రచికిత్సలు చేయిస్తున్నాం.

● బి.శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్

సమాచారం

తిరుమలగిరి ఎస్‌ఐగా వెంకటేశ్వర్లు



తిరుమలగిరి, మార్చి17 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి ఎస్‌ఐగా సీహెచ్ వెంకటేశ్వర్లు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ ఎస్‌ఐగా పనిచేసిన సురేష్, బియ్యం వ్యాపారి నుంచి కానిస్టేబుల్ నాగరాజు ద్వారా లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు జనవరి 28న తేదీన పట్టుబడ్డారు. 45రోజుల తర్వాత తిరుమలగిరికి ఎస్‌ఐని పోలీసు ఉన్నతాధికారులు కేటాయించారు. నల్లగొండలో వీఆర్‌లో ఉన్న వెంకటేశ్వర్లు బదిలీపై తిరుమలగిరికి వచ్చాడు. ఈ సందర్భంగా ఎస్‌ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల సహకారంతో మండంలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేస్తానని తెలిపారు.

ప్రభుత్వ అసిస్టెంట్ న్యాయవాదిగా షఫీవుల్లా



సూర్యాపేటలీగల్, మార్చి 17(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ అసిస్టెంట్ న్యాయవాదిగా షఫీవుల్లాను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు కేసుల్లో ప్రభుత్వ న్యాయవాదిగా షఫీవుల్లా మూడేళ్ల పాటు వ్యవహరిస్తారు. షఫీవుల్లా బార్ సభ్యులు అబినందనలు తెలిపారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

నూతనకల్, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఉద్యోగులు కోరాఉ. సోమవారం మండలంలోని చిల్పకుంట్ల గ్రామంలో మిషన్ భగీరథ ప్లాంట్ ఎదుటు మిషన్ భగీరథ ఉద్యోగులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ తమకు ఐదు నెలలుగా వేతనాలు రానందున కుటుంబాలను పోషించడం బారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు ఇచ్చే వరకు విధులకు రాకుండా సమ్మె చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రమేష్, గోపాల్, హరికృష్ణ, ఉప్పలయ్య, చంద్రయ్య, రామకృష్ణ, సైదులు, రాము, శేఖర్ పాల్గొన్నారు.

ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

గరిడేపల్లి, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో జరిగిన ఆర్య వైశ్య మండల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ఆర్య వైశ్య సంఘం నూతన కార్యాలయ భవనాన్ని త్వరలో నిర్మిస్తామని అన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో మండల కమిటీలను, గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారాన్ని కోదాడలో ఏప్రిల్ 13న నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పయిడిమర్రి రంగనాథ్, వంగవీటి శ్రీనివాస్, గెల్లి సతీష్, గుంటూరు రాము, నర్సింహారావు, తాటికొండ లక్ష్మణ్, ముచ్చర్ల గోపాలకృష్ణయ్య, గోరంట్ల శ్రీనివాస్, వీరస్వామి రమేష్, శ్రీనివాస్, పెద్దబాబు, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

నేరేడుచర్ల, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్‌నాయక్ అన్నారు. సైబర్ నేరాలపై సోమవారం మండలంలోని చిల్లేపల్లి గురుకుల పాఠశాల, కళాశాలలో పోలీసులు కళాబృందంతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను ప్రతిఒక్కరూ పాటించాలని అన్నారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దని అన్నారు. అనంతరం సాంస్కృతిక పాటలతో పోలీస్ కళాబృందం అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో జ్యోతిబాపూలే కళాశాల ప్రిన్సిపాల్ అనుకరణ, ఎల్లయ్య, గోపయ్య, చారి, గురులింగం పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఫీల్డ్ అసిస్టెంట్ మృతి



శ్రీను (ఫైల్ ఫోటో)

నాగారం, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని డి.కొత్తపల్లి గ్రామ ఉపాధిహమీ ఫీల్డ్ అసిస్టెంట్ మర్రిపెల్లి శ్రీను(38) అనారోగ్యంతో ఆదివారం రాత్రి మరణించారు. ఆయనకు భార్య, పదేళ్ల లోపు ఇద్దరు కుమారులు ఉన్నారు. శ్రీను అంత్యక్రియలను సోమవారం మధ్యాహ్నం స్వగ్రామంలో నిర్వహించారు. శ్రీను భౌతికకాయానికి ఎంపీడీవో కె.మారయ్య, డీటీ నసీమా బేగం పూల మాలలు వేసి నివాళులర్పించారు. డీఆర్‌డీఏ పీడీ పంపిన రూ.20 వేలను మృతుడి భార్య సంధ్యకు ఎంపీడీవో అందజేశారు. నివాళులర్పించిన వారిలో మాజీ వైఎస్ ఎంపీపీ గుంటకండ్ల మాణిమాల, మాజీ సర్పంచ్ యరాల నర్సింహరెడ్డి, ఏపీవోలు పి.రవి, లక్ష్మీ, గుండు వెంకన్న, టీఏలు రామ్‌నరేష్, సురేష్, నాగమణి, సూరయ్య, వీరాభద్రాచారి, ఫీల్డ్ అసిసెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు లింగానాయక్, యాదయ్య, కె.వెంకన్న, కళమ్మ, ఈదమ్మ, రవీందర్, లింగయ్య, చంద్రు తదితరులు ఉన్నారు.

మూడు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

కోదాడ రూరల్, మార్చి 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని రామాపురం క్రాస్ రోడ్డు వద్ద అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోను పట్టుకుని మూడు క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేసినట్లు రూరల్ ఎస్‌ఐ అనిల్‌రెడ్డి తెలిపారు. అనంతగిరి మండలానికి చెందిన సుల్తాని రాము గ్రామంలో రేషన్ బియ్యాన్ని ప్రజల నుంచి కొనుగోలు చేసి, ఆ బియ్యాన్ని ఆంధ్రాకు తరలిస్తుండగా రామాపురం క్రాస్ రోడ్డు వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. డీటీసీఎస్ రామిరెడ్డి ఫిర్యాదు మేరకు రాముపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

'మాదిగలను అన్యాయం చేస్తున్న కాంగ్రెస్'

సూర్యాపేట టౌన్, మార్చి 17(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలను చేపట్టి చేప మాదిగలకు అన్యాయం చేస్తోందని ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు బొజ్జ వెంకన్నమాదిగ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మునిసిపల్ కార్యాలయ ఆవరణలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. తక్షణమే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్ర వీరస్వామి, గంట భిక్షపతి, పరుశురాం,పడిదల సురేందర్ పాల్గొన్నారు.

చెరువు నీటిని కాపాడాలి

మునగాల, మార్చి 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని మాధవరం గ్రామ శివారులో ఉన్న చెరువ తూము నుంచి నీరు వృథాగా పోకుండా కాపాడాలని పలువురు రైతులు కోరారు. చెరువు తూములను కొందరు తీసినందున నీరు వృథాగా వాగులోకి వెళుతున్నాయని, ఉన్నాధికారులు స్పందించి నీటి వృథాను అరికట్టాలని రైతులు శ్రీను, వెంకన్న, రామారావు, రామయ్య, వెంకట్రాములు, సైదులు కోరారు.

వైభవంగా నరసింహుని వసంతోత్సవం



శేషవాహనంలో అలంకరించిన నరసింహుడు

మునగాల, మార్చి 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని రేపాల లక్ష్మీనృసింహుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా 9వ రోజు సోమవారం వసంతోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. నరసింహుడిని, అమ్మవార్లను పట్టు వస్త్రాలతో అలంకరించి, శేషవాహనం, పున్నమి వాహనాలో చేర్చి భక్తులు మోసూఇ వసంతోత్సవాన్ని మంగళవాయిద్యాలు, వేద పండితుల నడుమ నిర్వహించారు. ఆలయ ప్రాంగణం జై -జై నరసింహ అంటూ మార్మోగింది. నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లా నుంచి భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ సారిక రామయ్య, ప్రధాన అర్చకులడు చివలూరి రామ కృష్ణాచార్యులు, సాయి, వరికెల రమేష్, సీతారాములు, గోవర్ధన్‌రెడ్డి, పందిరి పుల్లారెడ్డి, బెజవాడ సీతారాములు, పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రథోత్సవం



ఫణిగిరిలో రథోత్సవంలో ఉత్సవమూర్తులు

నాగారం (ఆంధ్రజ్యోతి) మండలంలోని ఫణిగిరి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి రథోత్సవం, చక్ర స్నానం, అగ్ని హోమం ఆలయ ప్రధాన అర్చకుడు కురేశం సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో పూజారులు నిర్వహించారు. సీతా, రామ, లక్ష్మణ ఉత్సవమూర్తుల విగ్రహాలను రథంలో ఏర్పాటు చేసి డప్పు చప్పుళ్లు, కోలాట బృందాలతో గ్రామంలో ఉరేగించారు. స్వామి వారికి దూప దీప నైవేద్యా లతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్, ఆలయ ఈవో వై. శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవగా బొడ్రాయి వార్షికోత్సవం

కోదాడ రూరల్ (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పాత గుడిబండ గ్రామంలో 25వ బొడ్రాయి స్థాపిత వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయికి పూజలు చేయగా, నిర్వాహకులు ఏర్పాటు చేసిన జలాభిషేకంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న భక్తులు

డాటా ఎంట్రీ డబ్బులేవీ?

(5వపేజీ తరువాయి)

వరకు ఈ విధులు నిర్వహించారు. ఒక్కొక్కరికి కనీసం రూ.1,000 నుంచి రూ.15,000 వరకు చార్జీలు రావాల్సి ఉందని పలువురు ఆపరేటర్లు తెలిపారు. అంతేగాక మునిసిపాలిటీల్లో నోడల్ ఆఫీసర్లుగా పనిచేసిన వారికి సైతం రెమ్యునరేషన్ అందలేదని సమాచారం. గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి సమగ్ర సర్వే నిర్వహించిన ఎన్యుమరేటర్లకు రూ.10వేల మాత్రం ప్రభుత్వం చెల్లించింది. కానీ, నిరుద్యోగులమైన తమకు ప్రభుత్వం డబ్బులు చెల్లించడంలో కాలయాపన చేస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సూర్యాపేట జిల్లాలో డాటా ఎంట్రీ ఆపరేటర్లకు సుమారు రూ.1.07కోట్లు చెల్లించాల్సి ఉంది. అయితే ఇప్పటికే ఈ మొత్తానికి సంబంధించిన బిల్ పాస్ అయిందని, అది ఈ-కుబేర్‌లో ఉందని, రెండు మూడు రోజుల్లో నగదు డాటా ఎంట్రీ ఆపరేటర్ల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని అధికారులు చెబుతున్నారు.

బ్యాంక్ ఖాతాలో డబ్బు జమ చేస్తామన్నారు



సర్వేకు సంబంధించిన డాటా ఎంట్రీ పూర్తిగానే వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలో డబ్బు జమ చేస్తామని అధికారులు చెప్పారు. బ్యాంక్ ఖాతా నెంబర్ కూడా తీసుకున్నారు. ఈ సర్వేకు సంబంధించి నేను 343 మంది కుటుంబాలకు చెందిన వివరాలను ఆన్‌లైన్ చేశారు. అందుకు రూ.10,290 రావాలి. అధికారులు స్పందించి డబ్బులను బ్యాంక్ ఖాతాలో జమచేయాలి.

● ఎండీ నస్రీన్, తుర్కపల్లి

డబ్బు రాగానే కళాశాల ఫీజు చెల్లించాలనుకున్నా



మండల పరిషత్ కార్యాయంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన డాటా ఎంట్రీకి భువనగిరిలో ఒక రోజు పని చేసి 40 ఫారాలను ఆన్‌లైన్ చేశా. ఆ తర్వాత ఐదు రోజులు తుర్కపల్లి మండల కేంద్రంలో 265 మంది కుటుంబాలకు సంబంధించిన ఫారాలను ఆన్‌లైన్ చేశారు. ఫారంకు రూ.30 చొప్పున రూ.6,150 రావాలి. డాటా ఎంట్రీ డబ్బు వస్తే కళాశాల ఫీజు చెల్లించాల్సి ఉంది. సమగ్ర సర్వేలో పనిచేసిన ఎన్యుమరేటర్లు ప్రభుత్వం డబ్బులు ఇచ్చి, నిరుద్యోగులమైన తమకు డబ్బు చెల్లించకపోవడం అన్యాయమన్నారు.

● పలుగుల ఉష, వాసాలమర్రి

అవగాహన కల్పించడం అభినందనీయం

కోదాడ టౌన్, మార్చి 17(ఆంధ్రజ్యోతి): సబ్బుల తయారీపై విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయమని జిల్లా సైన్స్ అధికారి ఎల్.దేవరాజు అన్నారు. సైన్స్ ప్రయోగాల్లో భాగంగా సోమవారం కోదాడలోని బాయ్స్ హైస్కూల్‌లో విద్యార్థులకు సబ్బు తయారీపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు సబ్బులు, క్లీనింగ్ డిటర్జెంట్స్ తయారీ, చేతుల పరిశుభ్రతను పాఠశాల సైన్స్ విభాగం ఉపాధ్యాయులు నేర్పించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం డి.మార్కండేయ, సైన్స్ విభాగం ఉపాధ్యాయులు ఈ.శ్రీనివాసరెడ్డి, డి.లింగయ్య, హేమలత, రాణి, సునీల, అశోక్‌గౌడ్, ముక్తార్, విద్యార్థులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అనంతగిరి, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): ఉచిత పశు వైద్య శిబిరాన్ని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అన్నారు. సూర్యాపేట పశు సంవర్ధక శాఖ సౌజన్యంతో సోమవారం అనంతగిరి మండల కేంద్రంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ ఆధ్వర్యంలో ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి పశు వైద్యా దికారి హుస్సేన్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

దేవాలయానికి రూ.లక్ష విరాళం

కోదాడ రూరల్, మార్చి17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాపుగల్లు గ్రామానికి చెందిన ఉన్నం నాగేశ్వర్ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామంలోని రామలింగేశ్వరస్వామి దేవాలయానికి రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ చెక్కునుదేవాలయ కమిటీ సభ్యులకు ఆయన అన్నయ్య ఉన్నం హనుమంతరావు సోమవారం అందజేశారు. నాగేశ్వర్ కాకినాడలోని దివిస్ కంపెనీలో జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తొండపు సతీష్, సింగిల్ విండో చైర్మన్ నంబూరి సూర్యం, గుండుపల్లి శ్రీనివాసరావు, అన్నబత్తుల సుధాకర్, ముత్తవరపు వీరయ్య, పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

మునగాల, మార్చి 17(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో న్యూప్రజ్ఞ హైస్కూల్‌లో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారుల పాత్రలను విద్యార్థులు పోషించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశ్వర్లు పాఠశాల కరస్పాండెంట్ కె. కృష్ణమూర్తి, పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లోనూ ఒంటిపూట

(5వపేజీ తరువాయి) కొనసాగుతున్నాయి. అద్దె భవనాల కారణంగా చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. అసౌకర్యాల నడుమ అంగన్‌వాడీ టీచర్లు వారికి విద్యాబోధన చేస్తున్నారు. అయితే గ్రామీణాభివృద్ధిశాఖ అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదన లు పంపింది. ఒక్కో కేంద్రాన్ని రూ.8లక్షలపై చిలుకుతో నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. జిల్లాలో 130 అంగన్‌వాడీ కేందాల నిర్మాణానికి అధికారులు ప్రతిపాదించగా, 66 భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయి.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

గరిడేపల్లి: పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధించాలని ఎంఈవో, హెచ్‌ఎం పానుగోతు ఛత్రునాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోల కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు హాల్ టిక్కెట్లు అందజేశారు. అనంరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి: సీపీఎం

చిలుకూరు: ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని సీపీఎం నాయకులు కోరారు. ఆరు గ్యారంటీలను అమలు చేయనందుకు నిరసనగా సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష నిర్వహించి మాట్లాడారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో వేనేపల్లి వెంకటేశ్వరరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నరసింహారావు, నాగేటి రాములు, లింగయ్యపాల్గొన్నారు.

సక్కుబాయమ్మ మృతి బాధాకరం: మాజీ ఎమ్మెల్యే

కోదాడ రూరల్: సక్కుబాయమ్మ మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలోని గుడిబండ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు యరగాని రాధాకృష్ణ మాతృమూర్తి సక్కుబాయమ్మ సోమవారం ఉదయం మృతిచెందారు. ఆమె మృతదేహంపై బొల్లం మల్లయ్యయాదవ్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత్, రాధాకృష్ణ, ఖాజా పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను గుర్తించడానికే సీపీఎం పోరుబాట

మఠంపల్లి: ప్రజా సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి పరిష్కరించడం కోసం సీపీఎం పోరుబాట చేపట్టిందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు భూక్య పాండునాయక్ అన్నారు. సమస్యలను గుర్తించేందుకు సోమవారం మండలంలోని కృష్ణతండా, భీమ్లాతండాలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డ్రైనేజీల సమస్యను పరిష్కరించాలని తహసీల్దార్ మంగకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలు నాయక్, పి.రాము, లక్ష్మణ్‌నాయక్, బీల్యానాయక్, ఫకీరనాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

పెన్‌పహాడ్, తుంగతుర్తి: మండలంలోని 11ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు పెన్‌పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపీహెచ్‌ఈవో చంద్రశేఖర్‌రాజు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యాధికారి నకిరేకంటి రవికి అందజేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి స్రవంతి పాల్గొన్నారు.

● సూర్యాపేటలోని సుధాకర్ పీవీసీ పరిశ్రమ సహకారంతో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం తుంగతుర్తి మండలం గొట్టిపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రావణ్‌కుమార్, ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు నరాల తిరుమలరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు డీఏ వెంటనే చెల్లించాలి

మద్దిరాల: ఉద్యోగులకు డీఏను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రేపాక లింగయ్య డిమాండ్ చేశారు. సోమవారం మద్దిరాల మండల కేంద్రంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు డీఏను అడగవద్దని నిండు అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి అనడం సరికాదన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.రాములు, బి.వెంకటేశ్వర్లు, కొరివి మధు, అలీమోద్దీన్, నగేష్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరాంరెడ్డి, రోచిష్ణుకుమార్, విజయ్, శివకుమార్, సురేష్, శిల్ప పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

సూర్యాపేట క్రైం:ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్‌ఐ ఆర్.సాయిరాం అన్నారు. సోమవారం పట్టణంలోని కొత్త బస్‌స్టేషన్ కూడలి వద్ద వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.

పాఠశాలకు వాటర్ ఫిల్టర్ బహూకరణ

తిరుమలగిరి రూరల్: మండలంలోని జలాల్‌పురం ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలు శ్రీలతసూర్యారావు రూ.15వేల విలువైన ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్‌ను పాఠశాలకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో శాంతయ్య ప్రధానోపాధ్యాయులు అశోక్, ఉపాధ్యాయులు నారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో సీసీ రోడ్ల ఏర్పాటుకు కృషి

అనంతగిరి: మండలంలో అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్ల ఏర్పాటుకు కృషి చేస్తానని అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఉపాధి నిధులు రూ.5లక్షలతో మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. 20 గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.కోటి విడుదల చేసిన ఎమ్మెల్యే పద్మావతికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు డేగ కొండయ్య, కొండపల్లి వాసు, గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యానందం అంతయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

దేవాలయంలో కొబ్బరికాయల వేలం పాట

హుజూర్‌నగర్ రూరల్: మండలంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం కొబ్బరికాయలు, వాహన పూజా సామగ్రి వేలం పాట నిర్వహించారు రెండేళ్ల కాలపరిమితికి రూ.32వేలకు గోపాలపురం గ్రామానికి చెందిన మర్రికంటి నాగేశ్వరరావు పాట పాడి దక్కించుకున్నారు. అదే విధంగా దేవాలయం హుండీని లెక్కించారు. నాలుగు నెలలకు రూ.1.03 లక్షలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో టీవీ చలపతి, పరిశీలకులు ఏడుకొండలు, నరసింహచార్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నాగారం: అనారోగ్యంతో బాధ పడుతున్న మండలంలోని ఫణిగిరి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు కల్లెట్లపల్లి రాములు, పస్తాల గ్రామానికి చెందిన వడ్లకొండ నర్సయ్యగౌడ్‌ను మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌గౌడ్ సోమవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కె.ఉప్పలయ్య, శోభన్‌బాబు, కురం వెంకన్న, మల్యాల అశోక్, నాతి మహేష్, దోమల బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలి

తిరుమలగిరి: ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు డిమాండ్ చేశారు. నీటిని విడుదల చేయాలని కోరుతూ సోమవారం పార్టీ నాయకులతో కలిసి తిరుమలగిరి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నీటిని విడుదల చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడారి లింగయ్య, కడెం లింగయ్య, సోమయ్య, శ్రీను, భిక్షం పాల్గొన్నారు.